**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు : 6 వేల : 2.00


## హనుమాన్ చిన్నజయంతికి కొండగట్టు ముస్తాబు




హనుమాన్ చిన్న జయంతి వేడుకలకు జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆలయం ముస్తాబైంది.మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించి, చలువ పందిళ్లు వేశారు. భక్తులు, హనుమాన్ దీక్షాధారులు సుమారు 2 లక్షల మంది తరలివస్తారని అంచనా వేసిన ఆఫీసర్లు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మొత్తం 28 చలివేంద్రాలను సిద్ధం చేశారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేశారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు పంచాయతీ, రెవెన్యూ, హెల్త్, మిషన్ భగీరథ, ఆర్టీసీ, ఫైర్, పోలీస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ల ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని ఈవో శ్రీకాంత్ తెలిపారు. ఘాట్ రోడ్డు గుండా భారీ వాహనాలకు అనుమతి లేదని చెప్పారు. హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల నిర్వహణకు స్పెషల్ ఆఫీసర్‌గా అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావును నియమించారు. అలాగే 12 మంది సభ్యులతో ప్రత్యేకంగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. వీరు గురువారం స్వామివారిని దర్శించుకొని బాధ్యతలు తీసుకున్నారు.కొండగట్టులో మూడు రోజులపాటు జరిగే చిన్న జయంతి వేడుకలకు భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వెయ్యి మంది పోలీసులు, 100 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ అశోక్‌కుమార్ చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం

# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో



ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీరా?న్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్‌ఎండీఏతో పాటు ఎఫ్‌ఎస్డీఏ ను (ఫ్యూచర్ సిటీ డెవెలప్?మెంట్? అథారిటీ)ని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## సర్కారు సన్న బియ్యం ఎఫెక్ట్
## దిగొస్తున్న సన్న బియ్యం రేట్లు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

క్వింటాల్ కు రూ. 400 నుంచి రూ. 600 వరకు తగ్గిన రేటుఇప్పటికే జిల్లాల్లో 80 శాతం సన్న బియ్యం పంపిణీ సన్న బియ్యం ధరలు దిగొస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో మార్కెట్లో బియ్యం ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత నెల వరకు ఫైన్ క్వాలిటీ రైస్ ధరలు క్వింటాల్ రూ. 6,500 నుంచి రూ. 5,800 వరకు పలికాయి. ఇప్పుడు క్వింటాల్ కు రూ. 5 వేల లోపే ధర పలుకుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న రకం వరి సాగును ప్రోత్సహించింది. సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ప్రకటించింది. దీంతో అటు ప్రభుత్వం , ఇటు మిల్లర్లు పోటీపడి సన్న వడ్లు కొనుగోలు చేశారు. మరోవైపు పంపిణీ చేసిన సన్న బియ్యం సైతం నాణ్యతా ఉండడంతో ఎన్నడూలేని విధంగా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునేందుకు రేషన్ షాపులకు ఎగబడ్డారు. ఇప్పటికే జిల్లాల్లో దాదాపు 80 శాతం వరకు పంపిణీ పూర్తయింది.తగ్గిన సన్న రకం బియ్యం..ప్రస్తుతం సన్న బియ్యానికి డిమాండ్ తగ్గడంతో క్వింటాల్ కొత్త బియ్యాన్ని రూ. 5 వేల నుంచి రూ. 6 వేల దాకా అమ్మారు. బీపీటీ సోనా రూ. 5,400, ఆర్ఎన్ఆర్ రూ. 5,400, హెచ్ఎంటీ రూ. 5,600 , జైశ్రీరాం రూ. 5,500 దాకా విక్రయించారు. పాత బియ్యాన్ని రూ. 5,800 నుంచి రూ. 6,500 దాకా అమ్ముకున్నారు. గత నెలతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్లో కొత్త బియ్యం రకాన్ని బట్టి రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు విక్రయిస్తున్నాయి. ఈ నెలలో క్వింటాల్ కు రూ. 400 నుంచి రూ. 600 వరకు ధరలు తగ్గుముఖం పట్టాయి.

## తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పని కాంగ్రెస్ ప్రభుత్వం..



**-హుజురాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి...**
**-కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**

**హుజూరాబాద్, ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు రూ.6,07,70,412 విలువగల కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.హుజురాబాద్ మండలం 167 చెక్కులు, జ వి ్మ క ం ం ట మండలం 233 చెక్కులు,వీణవంక మండల 145 చెక్కులు,ఇల్లందకుంట మండలం 62 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ ఒక్క గ్రామానికైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేస్తూ, అమలు చేయని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,తులం బంగారానికి మోక్షం ఎప్పుడో చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే ఈరోజు ప్రజలకు ఊరట ఇస్తున్నాయి.కానీ వాటినే నిలిపివేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై విరోధాన్ని చూపుతోందని విమర్శించారు.కేసీఆర్ మీద కోపం ఉంటే పథకాల పేర్లు మార్చండి కానీ ప్రజలకు మేలు చేసే పథకాల్ని మాత్రం కొనసాగించండి అని హితవు పలికారు.ఆరోగ్యశ్రీ, కేసీఆర్ కిట్ వంటి జనహిత పథకాలు కూడా నిలిపివేయడం దారుణం అని అన్నారు.ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి కమిషన్లకు కేంద్రంగా రాష్ట్ర పరిపాలన నడుస్తోందని విమర్శించారు.చెక్కులతోపాటు తులం బంగారం కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు, జమ్మికుంట తహసీల్దార్ గట్ల రమేష్ బాబు, ఇల్లంతకుంట తహసీల్దార్ రాణి, హుజురాబాద్ వీణవంక డిప్యూటీ తాసిల్దారులు నవాజ్, నిజాముద్దీన్, జమ్మికుంట ఆర్ఐ గడ్డం శంకర్, జమ్మికుంట పీఎస్సిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్,వీణవంక పీఎస్సిఎస్ చైర్మన్ విజయ్ భాస్కర్,జమ్మికుంట మార్కెట్ చైర్మన్ స్వప్న సదానందం, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే కు ఘనంగా నివాళులు అర్పించిన
# బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**కరీంనగర్,ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**
మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే 199 జయంతి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని తెలిపారు.సమాజంలోని కులపరమైన వివక్షను రూపు మపడానికి తన జీవితాన్నే ధారపోసిన మహాత్ముడని కొనియాడారు.చదువు ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని తన భార్య సావిత్రి బాయి పూలే చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన గొప్ప ఆదర్శ మూర్తి అని అన్నారు.పూలే బ్రతికున్నంత కాలం బడుగుల అభ్యున్నతి కి కృషి చేసిన మహనీయులను నవ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. తన ఆశయాలను కొనసాగించడం కొరకు ప్రతి బీసీ బిడ్డ ముందుండాలని పిలుపునిచ్చారు. జ్యోతిబా పూలే మైదానంలో పూలే పుణ్య దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటపల్లి మురళి, గుమ్మడి శ్రీనివాస్, సుధాకర్ చారి , బీసీ అఖిలపక్ష నాయకులు సిరి శెట్టి రాజేష్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




**జహీరాబాద్, ఏప్రిల్ 11 (మన వార్తా):** జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ భారతీయ సామాజిక తత్వ వేత్త, సంఘ సంస్కర్త, సామాజిక ఉ ద్యమ కారుడు, రచయిత మహాత్మా జ్యోతిరావు గోవింద్ రావు పులే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె మాణిక్ రావు పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జహీరాబాద్, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, పార్టీ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ, నాయకులు మిథున్ రాజ్, శివప్ప, దత్తాత్రేయ, రాకేష్, తులసి దాస్ గుప్తా, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్




**–జ్యోతి రావు పులే 198 జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు...**

**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలో ఈ సందర్బంగా బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలె, ఈయన గొప్ప సంఘ సంసకర్త, 1870 లో మొట్టమొదటి మహిళా బాలికల పాఠశాల లను ఏర్పాటు చేసి శ్రీ అభ్యున్నతి కి పాటుపడిన వ్యక్తి, జ్యోతిరావు పూలె విగ్రహాన్ని వేములవాడ పట్టణం లో ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మొగిలి కరుణాకర్, పట్టణ యువత అధ్యక్షులు బండారి గవాస్కర్,వేములవాడ మండలం అర్బన్ అధ్యక్షులు పార్వతి మహేష్,బోయిన్పల్లి మండల్ అధ్యక్షులు దయ్యాల రాజశేఖర్, చంద్రగిరి సిద్ధార్థ, వాసం మల్లేశం యాదవ్, అనిల్ గౌడ్, రంజిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నం లింగారెడ్డి



**నార్సింగి (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11**
నార్సింగ్ మండల కేంద్రానికి చెందిన ఎన్నం లింగారెడ్డిని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ నియామక పత్రాన్నీ అందజేశారు, ఈ సందర్భంగా ఎన్నం లింగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉ ంచి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, బిజెపి ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను రైతులకు తెలియపరుస్తూ సంక్షేమ పథకాల కోసం ఇంటింటికి వివరిస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు, పార్టీ ఏ పిలుపునిచ్చిన పార్టీ ఆదేశాలనుసారం నడుచుకుంటానని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు, జిల్లా కిషన్ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఎంపీ రఘునందన్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణలకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే కు కలెక్టర్ ఘన నివాళి



**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
మహాత్మ జ్యోతిరావు పూలే కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీపీఆర్ఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపేట కాలువ పునరుద్ధరణ, ప్రతి చుక్కనీరు రైతు ఆశలకు ఆధారం



**వేములవాడ, ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శాసనసభ నియోజకవర్గం కోనరావుపేట మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ మరమ్మత్తు పనులు ప్రస్తుతం ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచనల మేరకు చేపడుతున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ%-%9 లో భాగంగా, మల్కపేట నుండి మారుపాక వరకు ఉన్న కుడికాలువను శ్రమపూర్వకంగా శుభ్రం చేయడం, అందులోని చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగించడం, పూడిక తీసివేత, అవసరమైన చోట బ్రిడ్జిలకు ప్రత్యామ్నాయంగా పైపుల ద్వారా నీటి ప్రవాహానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రామన్నపేట, సుద్దాల మధ్య బ్రిడ్జి కింద ఉన్న మట్టిని తొలగించి మధ్యలో పైపుల ఏర్పాటు పూర్తైంది. నాగారం, పల్లిమక్త గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై కూడా పైపుల ద్వారా నీటి ప్రవాహానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.వేసవి దృష్టిలో ఉంచుకొని, సాగు మరియు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కుడికాలువ ద్వారా సుమారు 20,000 ఎకరాలకు సాగునీరు అందనుంది.త్వరలోనే ఈ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది రైతుల సాగుకు ఊతమిచ్చే కీలక అంశంగా నిలవనుంది.

## ఆపద సమయంలో రక్తదానం చేసిన మేమున్నాము స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యుడు ఇందూరి రమేష్,ఇందూరి రాజు




**కొడిమ్యాల: ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి గారికి ఆరోగ్యం బాలేక జగిత్యాల విజయ హాస్పిటల్ చేరగా రక్తహీనత తో బాధపడుతున్న పెషేంట్ మోహన్ రెడ్డికి రక్తం ఎక్కించాలని డాక్టర్ గారు చెప్పారు పరిస్థితి తెలుసుకున్న మేమున్నాము స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ సంస్థ సభ్యుడైనా ఇందూరి రమేష్, ఇందూరి రాజు ఇరువురిని జగిత్యాల బ్లడ్ బ్యాంక్ పంపించి రక్తదానం చేయించారు రక్తదానం చేసిన రమేష్, రాజు ని పెషేంట్ కుటుంబ సభ్యులు సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు పలువురు అభినందించారు.

## పేదలపై భారం పడకుండా పెంచిన వంట గ్యాస్ ధర నిర్ణయాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి



**–మండల సిపిఎం పార్టీ డిమాండ్...**

**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వంట గ్యాస్ 50 రూపాయలు పెంచిన ధరలకు వ్యతిరేకంగా బోయిన్పల్లి, మండల కేంద్రంలో,సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురి జలా శ్రీధర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని విమర్శించడం జరుగుతుంది. దీనివల్ల ఈ రాష్ట్రంలో అట్టడుగు పేదల పై కూడా, ఉజ్వల పథకం లబ్ధిదారుల సాధారణ వినియోగదారులతో పాటు అనేక వర్గాల పై భారం పడుతుంది .కాబట్టి పెంచిన ధరలను తగ్గించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం,ఒత్తిడి తేవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా నాయకులు రామంచ అశోక్, బోయిన్పల్లి గ్రామస్తులు ఎడపల్లీ రాజు, అంజయ్య, రాజా మల్లయ్య, తదితరులుపాల్గొన్నారు.

## నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన..



**–రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు..**

**–34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి...**

**–నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం**

**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)** నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందని అన్నారు.

## యూనిట్ లో ఉత్పతి ప్రక్రియ విధానాన్ని పరిశీలన



**వేములవాడ , ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్లోని ఉద్యోగులతో ముచ్చటించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితె, అధికారులతో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు



**తహసిల్దార్ మన్నన్: చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11** ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తహసిల్దార్ మన్నన్ హెచ్చరించారు చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామ శివారులోని 112 సర్వే నంబరూలో కొంతమంది రైతులు భూమిని ఆక్రమించుకొని, భూమిని చదును చేసి, రాతి కడీలు ఏర్పాటు చేసి చుట్టూ ఇనుప జాలి చుట్టడంతో ఈ విషయాన్ని స్థానిక తహసిల్దార్ మన్నన్ దృష్టికి రావడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు వెంకట అనే సంఘటన స్థలానికి చేరుకొని భూమిని పరిశీలించి రైతులు ఏర్పాటు చేసిన కడీలను ఇనుప జాలిని తొలగింప చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్జాపల్లి గ్రామ శివారులోనీ 112 సర్వే నంబరు కొంతమంది ప్రజలు ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్టిఫికెట్లు లేకున్నా భూమిని ఆక్రమించుకొని రాతి కడీలు, వేయడం జరిగిందని, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోరాదని వెంటనే రాతి కడిలను తొలగించి, ఇనుప జాలిని తొలగించాలని ఆదేశాలు ఇవ్వడంతో తొలగించడం జరిగిందని, ఎవరు కూడా ప్రభుత్వ భూమిని ఆక్రమించకూడదని, ఒకవేళ ఆక్రమిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మన్నన్ తో పాటు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నార్సింగి (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11** భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, నార్సింగ్ మండల కన్వీనర్ రాజాగౌడ్ అన్నారు, నార్సింగ్ మండలం నర్సంపల్లి, పెద్దతండ, గ్రామాలలో మండల పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని వాడ వాడల మహనీయుల చిత్రపటాలు పట్టుకొని పాదయాత్ర నిర్వహించారు, అంబేద్కర్, మహాత్మా గాంధీ, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం చూస్తుందని భారత రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి చేస్తున్న విచ్ఛిన్నం మతద్వేషాలను, రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపి మాటలను ఖండించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు, మానవులంతా సమానమేనని భారత రాజ్యాంగం వచ్చిన తర్వాతే స్వేచ్ఛ అనేది ఉందని నేడు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే విధంగా ఆలోచన చేయడం బాధాకరమని ప్రతి ఒక్కరూ ఆ విషయాన్ని ఖండించాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, నార్సింగి మండల కన్వీనర్ రాజాగౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బాలరాజ్ గౌడ్, మాజీ టెలికం బోర్డు మెంబర్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, బాచి, శంకర్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, బీసీ సెల్ నాయకులు రాజేష్ గౌడ్, నర్సంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అన్వర్,అంజాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు...



**శంకరపట్నం:ఏప్రిల్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘసంస్కర్త సమకాలిన సామాజిక రుగ్మతలను కుల వివక్ష భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి బాలికల విద్య స్త్రీ హక్కులు,వితంతు పునర్వివాహానికి కృషిచేసిన మహనీయుడు అని,బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం సాధికారతకు పరితపించిన సాంఘిక విప్లవకారుడు మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె స్వరూప మాట్లాడుతూ.. మహిళలకు బడుగు బలహీన వర్గాలకు అగ్రవర్ణ పేదలకు చదువును అందించిన గొప్ప మహనీయుడని విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుందని,జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుందని,అభివృద్ధి లేకపోతే సంపాదన నశిస్తుందని, గాఢంగా విశ్వసించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బొంగోని అభిలాష్ గౌడ్ మాట్లాడుతూ..బీసీల ఐక్యత కోసం పూలే తన జీవితాన్ని దారపోశారని ఆధిపత్య కులాలపై ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలతో పాటు నిబద్ధత అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్,డిప్యూటీ తహసిల్దార్ పార్థసారథి,ఆర్ ఐ బాలకిషన్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గూళ్ల రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చింతి రెడ్డి పద్మ, బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్,నాయకులు షారుక్, సదానందం,గుర్రం శ్రీనివాస్, బైరి తిరుపతి,బొంగోని శ్రావణ్,గౌడిషాల ప్రవీణ్,భూమ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వల గ్రామంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు



**–2 లీటర్ల నాటు సారా 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం..**
**శంకరపట్నం:ఏప్రిల్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కల్వల గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. కరీంనగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ కే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా, కల్వల గ్రామానికి చెందిన శివరాత్రి మల్లయ్య అనే వ్యక్తి వద్ద రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని నాటు సారా తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లం పానకం మరియు తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుల్ లు కుమార్ యాదవ్,కమలాకర్,సంతోష్ సాయి, కాసింబి,కమలుద్దీన్ పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి...




**–రజతోత్సవ సభ సందర్భంగా వాల్ పోస్టర్ విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్...**
**–బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు...**
**ఎల్కతుర్తి ఏప్రిల్ 11(మన వార్త ప్రతినిధి)**
హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్ నుండి బీఆర్ఎస్ గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఎల్కతుర్తి %శ% రోడ్డు చింతలపల్లి గ్రామం లో ఈ నెల 27న జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ గారు తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27 నా జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**రామాయంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11**
మెదక్ జిల్లా రామాయంపేట పట్టణములోవెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు, గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావ్. రామాయంపేట మాజీ జెడ్పిటిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి. పోచమ్మల అశ్విని శ్రీనివాస్. కాంగ్రెస్ నాయకులు దేమే యాదగిరి. సుందర్ సింగ్, సురేష్, పాతూరు రాజు. తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి ప్రణయ్ ను సన్మానించిన ప్రముఖ సంఘ సేవకుడు పరంజ్యోతి



**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11**
చేగుంట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బోయిన్పల్లి ప్రణయ్ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆయన పరంజ్యోతి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మండల సర్వే రవీందర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



**చిన్న శంకరంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మంచి ఆదర్శప్రాయుడని యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు, మహనీయుని జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం జరుపుకోవడం జరుగుతుందని ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే గ్రామం నుండి రాష్ట్రస్థాయి వరకు అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే సమానత్వం కోసం పరితపించిన స్ఫూర్తిదాత



**–బి రామచందర్ సీపీఎం కార్యదర్శి...**
**జహీరాబాద్, ఏప్రిల్ 11 (మన వార్తా):** జ్యోతిరావు పూలే జీవితం సమాజానికి ఎంతో ఆదర్శవంతమైన దని, సమానత్వం కోసం పరితపించిన స్ఫూర్తి దాత పూలే అని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి రాంచందర్ అన్నారు. జ్యోతి రావు పూలె జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ శ్రామిక్ భవన్ లో శు క్రవారం పూలె చిత్ర పటానికి పూలమాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బి రాంచందర్ మాట్లాడుతూ జోతిరావు పూలె మహిళలకు చదువు చెప్పించ్చడం కోసం తన భార్యకే విద్య నేర్పి, మహిళలకు చదువు చెప్పడానికి మనువాద సమాజం ఎన్ని ఆటంకాలు కల్గించిన మొక్కవోణీ దీక్షతో చదువు నేర్పించిన గొప్ప త్యాగమూర్తి పూలె అన్నారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా, సతీ సహాగమనానికి వ్యతిరేకంగా, నిజాయితీగా పోరాడిన త్యాగ ధనుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, రాములు, సంతోష్ కుమార్, పునీత్ కుమార్, దిక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, గల్లీరెడ్డి, గుండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన చెరుకు తీరిన నీటి సమస్య



**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11**
చేగుంట మండలం వడియారం గ్రామంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సమస్యను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చేరుకు శ్రీనివాన్ రెడ్డి, దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి తో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది, నీటి సమస్యను తీర్చాలని కోరిన వెంటనే సమస్యను పరిష్కరించినందుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయపాల్ రెడ్డి లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సాయికుమార్ గౌడ్, నరసింహులు, కుమార్, ఆంజనేయులు, నాగార్జున, బలరాం, అనిల్, ముఖేష్, వెంకటలక్ష్మి, లావణ్య, లక్ష్మి, కావ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్వో కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**చేగుంట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 11**
చేగుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన నివాళులర్పించారూ, అనంతరం ఆయన మాట్లాడుతూ మహనియులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మండల సర్వేయర్ రవీందర్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయిత పరంజ్యోతి, తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరంపై సన్నాహక సమావేశం



**–విద్యార్థుల సంఖ్య పెంచుకుందాం సహకరించండి: కంకణాల నీరజ..**

**శంకరపట్నం:ఎప్రిల్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి శుక్రవారం గ్రామ పెద్దలు,మాజీ ప్రజాప్రతినితులు, వివిధ వర్గాల ప్రతినితులతో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ విద్య సంవత్సరం విద్యార్థుల విద్య ప్రగతి,పాఠశాల అవసరాలు,మౌలిక వసతులుపై వివరిస్తూ.. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి గ్రామస్తుల సహకారం,ఆవశ్యకతను వివరించారు.సమావేశానికి హాజరైన గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థుల విద్యా ప్రగతి పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు.వివిధ సందర్భాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులని,వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను, ప్రోత్సాహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలిని గ్రామస్తులు,మాజీ ప్రజాప్రతినితులు అభినందించారు.ప్రధానోపాధ్యాయుల సూచనల మేరకు బడి బాట కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటామాని గ్రామ పెద్దలు తెలిపారు.విద్యాసంవత్సరం పూర్తి కాకముందే వచ్చే విద్యా సంవత్సరం గూర్చి ఇంత ముందస్తుగా సమావేశాన్ని నిర్వహించి కార్యోనముఖులిని చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని వారు ప్రత్యేకంగా అభినందించారు.ఆహ్వానించగానే వచ్చిన పెద్దలకు ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు మోరే శ్రీనివాస్,నరహరి బుచ్చి రెడ్డి,మేడుదుల వెంకన్న, సింగిరెడ్డి సుభాష్ రెడ్డి,తుమ్మ రఘుపతి,వెంకటపతి,నల్ల వెంకట్ రెడ్డి,దాసారపు నరేందర్,నేరెళ్ళ సంతోష్ కుమార్,మరాటి నారాయణ,గాజుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు విద్య తో పాటు, ధైర్యం, వ్యక్తిత్వం చాలా అవసరం



**హసన్ పర్తి ఏప్రిల్11(మనవార్త ప్రతినిధి):**శుక్రవారం హసనపర్తి లోని ప్రభుత్వ బాలికల పాఠశాల లో ప్రిన్సిపాల్ సుమ అద్యకతన నిర్వహించిన జెండర్ ఈక్వాలిటి, బాలికా సాధికారత' అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలకు బాల్యం ఎంతో ముఖ్యమైనదని బాల్యదశలో జీవితానికి సరైన మెట్లు ఎంచుకొని సక్రమ మార్గాల్లో నడిచేందుకు భవిష్యత్తులో ఇంట,బయట గెలిచేందుకు ఉపయోగపడు తుందని అన్నారు, ఎవరినో ఆదర్శంగా తీసుకునే కన్నా తమను ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తు దిద్దుకోవాలని తమకు తామే రోల్ మోడల్ గా ఉండి భవిష్యత్తును చక్కదిద్దుకొని మంచి పౌరులుగా ఎదగాలని బాల్యాన్ని బుగ్గి పాలు చేసుకోకుండా సరైన ప్రణాళికలు రూపొందించుకొని చక్కటి జీవితాన్ని పొందాలని సూచించారు.కార్యక్రమం లో టీచర్స్, పిల్లాలు, సిబ్బంది పాల్గొన్నారు.


# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే



**–199వ పూలే జయంతిలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..**

**వరంగల్ ఏప్రిల్ 11(మనవార్త ప్రతినిధి):**వరంగల్ సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయం లో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు




**హనుమకొండ ఏప్రిల్ 11(మనవార్త ప్రతినిధి):**శుక్రవారం హనుమకొండ జిల్లా లోని బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ స్పీకర్ మధుసూదనచారి పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అనంతరం ఈ నేల ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల గురించి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు తక్కలపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే , రాజయ్య హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, రాకేష్ రెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...



**శంకరపట్నం:ఎప్రిల్11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం ఆముదాలపల్లి,మొలంగూర్ సబ్ స్టేషన్ ల పరిధిలో నెలవారి మరమ్మత్తుల కారణంగా ఈరోజు ఉదయం 9 గంటల నుండి10:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆముదాలపల్లి సెక్షన్ ఏఈ,రఘు ఒక ప్రకటనలో తెలిపారు.కావున మొలంగూర్ ఇండస్ట్రియల్ ఏరియా, చింతలపల్లి,నల్లవెంకయ్య పల్లి,గుడాటిపల్లి,మెట్పల్లి, రాజాపూర్,ఆముదాలపల్లి గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

## భద్రాచలంలో జ్యోతిరావు పూలే కు నివాళి అర్పించినఎంపీ రవిచంద్ర. మాజీ మంత్రి రేగ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 11 ( మనవార్త ప్రతినిధి)**
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆయనకు నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో కలిసి భద్రాచలం లోని రెడ్డి సత్రంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని శ్లాఘించారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని ఆ రోజుల్లోనే భావించిన గొప్ప నాయకుడు పూలే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నడుస్తూ, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆయా వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో బడుగు, బలహీన వర్గాల వారందరము భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ గడ్డపై జ్యోతిబాపూలే పుట్టడం మన అదృష్టం..



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**మహనీయులైన మహాత్మా జ్యోతి బాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో మార్పుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే కారణమని అన్నారు. మహనీయులు ఏప్రిల్ 11 , 1827 వ సంవత్సరం జన్మించారని , వారు ఒక సామాజిక పరివర్తనగా తీసుకొని నాడు సాంఘిక దురాచారాలకు పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. పూలే అంటే అందరివాడు అంటూ కులాల భేదం లేకుండా సామాజిక న్యాయం అనే కోరుకున్నారు. కులాలకు అతీతంగా పనిచేయాలని అణగారిన వర్గాలను పైకి తీసుకొని రావాలనే దిశగా,హాస్టల్స్ లో ప్రతి విద్యార్థి కడుపు నిండా అన్నం తినాలనే సంకల్పంతో మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో రుచి కరమైన అందించేందుకు ప్రభుత్వం అందిస్తుందన్నారు.పేద వారి సమస్య పరిష్కరించాలన్నదే ఈ జయంతి యొక్క ఉద్దేశమని అన్నారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున్న ఒక పండుగ వాతావరణంలో నిర్వహించు కుంటున్నామని , సమ సమాజానికి నిర్మాణం చేయాలని , అట్టడుగున వర్గాల వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేదలకు అతీతంగా కులాల భేదం లేకుండా ప్రతి బీద కుటుంబం కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో బీద స్తితి పోవాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే అని , కులాల అంతరాలు పోవాలంటే చదివే చిరునామా అని దానికి విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య , మున్సిపల్ కమిషనర్ రాజలింగం , మాజీ మున్సిపల్ చైర్మన్ , వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా పేద ప్రజల ఆరోగ్యలను కాపాడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**తలకొండపల్లి.ఏప్రిల్ 11. మన వార్త ప్రతినిధి**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంచౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాలే వెంకటమ్మ భర్త పేరు రాములు అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లడం జరిగింది. అక్కడి డాక్టర్లు చాలా డబ్బులు అవుతాయి అని చెప్పడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి సహకారంతో స్థానిక శాసనసభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి ని కలవడం జరిగింది. వెంటనే స్పందించిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎల్.ఓ.సి కోసం రిఫర్ చేయడంతో నిన్న మంజూరైన ఎల్.ఓ.సి. 45000 రూపాయల చెక్కును తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డితో కలిసి స్థానిక నాయకులు తడసిన ప్రదీప్ రెడ్డి కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు టి శ్రీరాంరెడ్డి, డి మల్లయ్య, జాజాల నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ గోడ పత్రికను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాననసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వాళ్లు శనివారం రోజు ఏర్పాటుచేసిన గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై గోడపత్రిక పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విప్ బీర్ల అయిలయ్యను తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి అమూల్యమైన సేవలు అందిచరన్నారు. వాళ్ళ అనుభవం జ్ఞానం యువతకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. వృద్ధాప్యంలో వాళ్లకు అండగా నిలవాలని..కని పెంచిన బిడ్డల్ని కంటికి రెప్పలా కాపాడి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పిల్లల్ని ప్రయోజకుల్ని చేశారన్నారు. అలాంటి వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన గోడపత్రిక పోస్టర్ లో సీనియర్ సిటిజన్స్ ని ఇబ్బందుల గురి చేస్తే ఎన్ని సెక్షన్లు ఉన్నాయో వాటిని ఈ పోస్టర్ లో చూపించడం జరిగిందన్నారు.

## గుండెపోటుకు వారం ముందు కనిపించే లక్షణాలు ఇవే..అంటున్న ఆరోగ్య నిపుణులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈ మధ్యకాలంలో గుండెపోటుతో మరణించారన్న వార్తలు తరచూ వింటున్నాం. కానీ గుండెపోటు అనేది అకస్మాత్తుగా రాదని , ముందస్తు హెచ్చరికలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే వారం రోజుల ముందే ఈ లక్షణఆలు కనిపించడం మొదలవుతాయి. ఈ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. కొందరు నిపుణులు గుండెపోటు లక్షణాలు 1-2 నెలల ముందే కనిపిస్తాయని , వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి , ఛాతీ మధ్యలో ఒత్తిడి , బిగుతు లేదా నొప్పి ఉండవచ్చు , ఇది కొన్ని నిమిషాలు లేదా ఎక్కువసేపు ఉండవచ్చు , సాధారణంగా ఎడమ చేతిలో నొప్పి మొదలై..రెండు చేతులకూ పాకవచ్చు , శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది , ఊపిరి తీసుకోవడంలో ఆటంకం కలగడం లేదా శ్వాస ఆడకపోవడం , అన్నటికంటే ముఖ్యంగా ఛాతీ నొప్పితో కలిసి వస్తే..వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. అలసట లేదా బలహీనత , అసాధారణమైన అలసట , శరీరం బలహీనంగా అనిపించడం , ముఖ్యంగా స్త్రీలలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ హార్ట్ , బ్లడ్ అండ్ లంగ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం పురుషుల కంటే మహిళల్లో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది. చేయి , భుజం లేదా దవడలో నొప్పి ,ఛాతీ నుండి ఎడమ చేయి , భుజం లేదా దవడ వైపు వ్యాపించే నొప్పి లేదా అసౌకర్యం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. వికారం లేదా చెమటలు: కడుపులో అసౌకర్యం , వాంతులు వచ్చేలా ఉండటం లేదా చల్లని చెమటలు పట్టడం వంటివి కూడా గుండె పోటుకు సంకేతాలు అని చెప్పవచ్చు. తల తిరగడం లేదా మూర్ఛ: రక్తప్రవాహం తగ్గడం వల్ల తల తిరగడం లేదా స్పృహ కోల్పోయే భావన కలగడం కూడా హార్ట్ అటాక్ కు సంకేతాలు. ఇలాంటి సమయంలో వెంటనే వైద్యుడిని కలవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



**వేములవాడ ఏప్రిల్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దేశ మొదటి సంఘసంస్కర్తగా, దేశంలో ఉన్న అసమానతలను తొలగించడం కోసం విద్యాను ప్రధానమైన ఆయుధంగా భావించి బడుగు బలహీన వర్గాలకు విద్యను ఆయుధంగా అందించిన మహనీయుడని కొనియాడారు. భారత దేశంలో స్త్రీలను వంటగదికే అంకితం చేసిన మనువాద కుట్ర నుంచి విముక్తి కలిగించే ఆయుధంగా విద్యను అందించడం కోసం సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకర్, సిరిగిరి రామచందర్, బొడ్డు రాములు, గుండా థామస్, గుడిసె మనోజ్ కుమార్, గసికంటి ప్రభాకర్, జింక శ్రీధర్, రాగుల రాంప్రసాద్, గుడిసె కిషన్, సామర్ల ప్రతాప్, ముద్రకోల గణేష్, జింక శ్రీకాంత్, కొమ్ము రణధీర్, నేదురు జనార్ధన్, శంకర్ మల్యాల శంకర్, కొమ్ము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల కోసం బాల సదన్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన..



**-అనాధలకు ప్రభుత్వము అండగా ఉంటుంది...**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అనాధ పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించు కుంటున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని , నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ, పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని , త్వరతగతిన పనులు పూర్తి చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , మున్సిపల్ కమిషనర్ రాజలింగం ఏ సి డి పి ఓ రమ , బీ ఆర్ బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోజన్ బాంబు పేలుస్తానన్న కేటీఆర్ కనీసం ఉల్లిగడ్డ బాంబు కూడా పేల్చలేకపోయాడు



**-కేటీఆర్ ప్రెస్ మీట్ కు కౌంటర్ ఇచ్చిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

48 గంటల తర్వాత హైడ్రోజన్ బాంబు పెల్చుతానన్నా కేటీఆర్ మీరు వేసిన బాంబుకీ ఎంత పెద్ద చప్పుడు వస్తుందో..మీరు వేసే హైడ్రోజన్ బాంబు వల్ల దేశం హల్ల కల్లోలం అవుతుందనుకున్న..కానీ మీరు కనిసం ఉల్లిగడ్డ బాంబు కూడా వేయలేకపోయారు.శుక్రవారం రోజు మీరు పెట్టిన ప్రెస్ మీట్ సారాంశం ఏమిటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వానికీ పదివేల కోట్ల రూపాయలు వచ్చాయి ప్రభుత్వం చేస్తున్న పనులు సజావుగా జరిగి దీని వల్ల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతారో ఏమో అనే ఆలోచన కనపడితే తప్ప ఏ మాత్రం మీ మాటల్లో క్లారిటీ లేదు ఐసిఐసిఐ బ్యాంకు అనేది ఏమైనా ఉడిపి హోటల్ హ బ్యాంకు వాళ్లకు తెలియదా ఏ భూమికి ఎంత ఇవ్వాలి , ఎ ప్రతిపాదికన ఇవ్వాలి అనేది తెలియదా బ్యాంకు వాళ్ళ కి నామ్స్ నువ్వు నేర్పుతున్నావా.తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించేటట్టు నువ్వు అక్కడ నరేంద్ర మోడీని ఫైనాన్స్ మినిస్టర్ ని వాళ్ళందరికీ తెలుసో..తెలియదో ఇది జరిగిందని చెప్పి మీరు కచ్చితంగా దీనిపై విచారణ చేయాలని చెప్పి అవసరమైతే సిబిఐ కి ఇవ్వాలని పొంకనాల మాటలు మాట్లాడుతున్నావు.గతంలో మీ ప్రభుత్వంలో అవే భూములు మీ హయాంలో కోర్టులో ఉన్నప్పుడు ఏం మాట్లాడలేదు ఎందుకు..అప్పుడే ఇవి అటవీ భూముల కాదా అని తేల్చుకునేది ఉంటివి. కేటీఆర్ బిల్లీ రావుతో చేరి ఆ భూములను మింగేయాలని చూస్తే ఈరోజు ఆ భూములను మింగలేకపోయాను అనే బాధ మీలో కనపడుతుంది. ఈ రోజు మీ ప్రెస్ మీట్ చూస్తే ఎవరో ఎంపీ ఉన్నారని చెబుతావు , ఆ ఎంపీ పేరు చెప్పవు , ఆ ఎంపీ పేరు చెప్పు అంటే తర్వాత అతనిని ఆ స్కాంలో ఇరికించి చెప్తా అంటావు..ఇలా తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ ఉంటావు. కంచ గచ్చిబౌలి భూముల చుట్టూ అభివృద్ధి పేరుతో మీరు కూడా రోడ్లు వేసిన విషయాన్ని మర్చిపోతున్నారు..అక్కడ అడవి ఉందని మీ ప్రభుత్వంలో ఇది ప్రభుత్వ భూమి..? లేక అటవీ భూమా హ అని తెలియకుండానే ప్రజలను కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## జర్నలిస్టులకు అండగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య



**-బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శనివారం రోజు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి తమ తమ పత్రికలలో ప్రచురితం చేస్తూ ప్రజల ముందుంచుతున్న విలేకరులకు పట్టాలివ్వడం ఆనందదాయకంగా భావిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం ఆశ చూపి ఇళ్ళ స్థలాలు ఇస్తామని మభ్య పెడుతూ కాలయాపన చేసిందని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి వేచి చూస్తున్న విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో తన చేతుల మీదుగా పట్టాలు అందజేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇవే కాదు నియోజకవర్గంలో పని చేస్తున్న విలేకరులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా తోడ్పాటున అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా మన రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందని అన్నారు.2 లక్షల రూపాయల రుణమాఫీ చేసీ రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని అన్నారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతు వద్ద నుండి బియ్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సన్నబియ్యాన్ని అందిస్తుందని ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని , అదే విదంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు దండుకట్టండి. భీఆర్ఎస్ పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి.గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 11 ( మన వార్తా ప్రతినిధి)**బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలనిపిలుపునిచ్చారు.సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన..



**-అంగరంగ వైభవంగా శ్రీనివానుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3100 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని మహా మంగళ హారతులను సమర్పించగా భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇద్దరికీ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి...




**ఇల్లంతకుంట ఏప్రిల్ 11 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలం పోలీస్ స్టేషన్లో ఇద్దరూ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామంచ తిరుపతి,మల్యాల మోహన్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం రోజున స్థానిక ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వారితో మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి చాలా గర్వకారణమని పదోన్నతి లభించడం వీధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని పోలీస్ శాఖ గౌరవం ప్రతిష్ట పెరిగే విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నత అధికారుల నుండి మన్ననలు అందుకోవాలని అన్నారు.ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేయడంతో పాటు బాధ్యత విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం రామంచ తిరుపతి, మల్యాల మోహన్ మాట్లాడుతూ వీధి నిర్వహణలో శాఖపరమైన సహకారం అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## వావిలాలలో బోర్ ను ప్రారంభించిన మార్కెట్ చైర్మెన్..



**జమ్మికుంట, ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**

వావిలాలలో నూతన బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు.వేసవి కాలం ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ, గ్రామ కార్యదర్శి రాము, కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు..



**జమ్మికుంట, ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**

మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతిని పురస్కరించుకుని చాణిక్య డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రయత్నం చేసిన సంఘసంస్కర్త, మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు సాయికృష్ణ, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు



**కమలాపూర్ ఏప్రిల్ 11(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అటువంటి జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా జరిగాయి. పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యభివృద్ధి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త మానవతావాది కుల పరమైన వివక్షలు అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దారబోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని వారి చేసిన సేవలను గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చరణ్ పటేల్, బాలసాని రమేష్, పోడేటి బిక్షపతి, బొల్లం రాజిరెడ్డి, కిన్నెర కృషమూర్తి, మారేపల్లి మహేష్, పాక చెంద్రమౌళి కమలాపూర్ మండల్ యూత్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ ఉపాధ్యక్షులు చేరాల రోహిత్ కుమార్ అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్,మండల్ జనరల్ సెక్రటరీ మిల్కురి అరవింద్, మొగిలిచర్ల శ్రీనివాస్,వైనాల వంశీ, మొండెద్దుల నాగరాజు,మారపెల్లి సత్యపాల్,శ్రీధర్, మాట్ల రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన హన్మకొండ పోలీసులు



**హనుమకొండ ఏప్రిల్ 11(మనవార్త ప్రతినిధి):** శుక్రవారం హన్మకొండ పోలీస్ హనుమాన్ టెంపుల్ పెగడపల్లి డబ్బాల వద్ద పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ముగ్గురు యువకులు బైక్ పై అనుమానస్పదంగా ఉండగా యస్.ఐ, కె. కిశోర్ సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ యూరియా సంచి ఓపెన్ చేసి చూడగా అందులో ఒక కవర్ లో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని వారి ముగ్గురిని విచారించగా దేవునూరి సంజయ్ గంజాయి గురించి ఎంజాల శివరాం ను అడగగా శివరాం స్నేహితుడైన అఖిల్, గుర్రంపేట గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా వాసి వద్ద దొరుకుతుందని తన ఫోన్ నంబర్ ఇవ్వగా, అతనికి ఫోన్ చేసి 3 కిలోల గంజాయి కావాలని అడగగా ఆ అఖిల్ అనే వ్యక్తి భూపాలపల్లి వద్దకి వస్తే ఇస్తాను అనగా అతడు చ్చిపిన వియడంగా నా మరో స్నేహితుడు భాగ్యరాజ్ తన స్కూటీ బండిపై భూపాలపల్లి కి వెళ్ళి అక్కడ అఖిల్ వద్ద 3 కిలోల గంజాయి కవర్ ఇవ్వగా వారికి డబ్బులు చెల్లించి ఇట్టి గంజాయి ఉన్న కవర్ ని తీసుకుని స్కూటీ డిక్కిలో పెట్టుకుని తిరిగి హన్మకొండకు వచ్చినారని. గంజాయి త్రాగే అలవాటు ఉన్న అతనికి వరుసకు తమ్ముడైన శివరాం కు అమ్మినాడని. ఇలా చాలా మంది గంజాయి త్రాగేవారికి అమ్మగా మిగిలిన గంజాయిని తీసుకుని శుక్రవారం సంజయ్, శివరాం మనోజ్ కుమార్ గంజాయి త్రాగే వ్యక్తి ఈ ముగ్గురు హనుమాన్ టెంపుల్, డబ్బల వద్దకు బజాజ్ పల్సర్ బైక్ పై రాగా పోలీస్ వారిని చూసి పరిపోవుటకు ప్రయత్నిస్తుండగా పోలీస్ వారు వారి ముగ్గుర్ని పరిపోతుండగా పట్టుకున్నారు.వీరు మరికొందరి కి ఇట్టి గంజాయిని తాగటానికి అమ్మి మిగితా గంజాయి ని అమ్ముటకు తాగుటకు హన్మకొండ లోని హనుమాన్ టెంపుల్ వద్దకు రాగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వీరిని పోలీస్ లు పట్టుకుని కేసు నమోదు చేశారు.నేరస్థుల వివరాలు,దేవునూరి సంజయ్ రామ్ మోహన్,,యెంజాల శివ రామ్ సదానందం,తుల మనోజ్ కుమార్ కుమారస్వామి, పరారీలో సందీప్, అఖిల్, భాగ్యరాజ్, కరన్,అద్యాంత్, దీనిష్ వాసు. పై నేరస్థుల వద్ద స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు 1 కేజి 730 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్,మోటర్ సైకిల్.స్వాధీనం చేసుకున్నారు నేరస్తులను పట్టుకున్న సిబ్బందిని ఏసిపి దేవేందర్ రెడ్డి అభినందించారు.

## దహన సంస్కారాలకు కేతిరెడ్డి ఆర్థిక సహాయం..

**ఇల్లంతకుంట ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజు అనే నిరుపేద యువకుడు గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో అనారోగ్యంతో పోరాడుతూ శుక్రవారం రోజున తుది శ్వాస విడిచాడు అని కుటుంబీకులు తెలియజేయగా.పెద్దలింగాపూర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి ఆ నిరుపేద కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేస్తూ మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి అన్ని వేళలో అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల కొరకు తక్షణ సహాయం 5000,వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## సర్టిఫికెట్ల కోర్సులు ప్రారంభం....



**-మెట్రో 6న్యూస్/గంభీరావుపేట..**

**గంభీరావుపేట్ ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు అనగా 11 -4 -2025న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి అధ్యక్షతన, రసాయన శాస్త్ర విభాగం, జంతు శాస్త్ర విభాగం మరియు ఆర్థిక శాస్త్ర విభాగం వారి సౌజన్యంతో సర్టిఫికెట్ల కోర్సును ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సర్టిఫికెట్ కోర్సుల వలన స్వయం ఉపాధి పొందటమే కాకుండా ఆయా విభాగాల నుండి సంపూర్ణ అవగాహనను మరియు విజ్ఞానాన్ని పొందవచ్చని ఈ సర్టిఫికెట్ల కోర్సులను విజయవంతం చేయాలని తెలియజేశారు. అలాగే రసాయన శాస్త్ర జంతు శాస్త్ర మరియు ఆర్థిక శాస్త్ర విభాగ అధ్యాపకులు వీ.వాణి, డాక్టర్.కే.వీ బిక్షమయ్య,బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు సర్టిఫికెట్ల కోర్సు కు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్,%×%ఐ ఓ ఏసీకోఆర్డినేటర్ డాక్టర్.వై ఆంజనేయులు, %హూాఖ% టి ఏ ఎస్ కె.కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, . ఎన్ ఎస్ ఎస్ పిఓ పాక ధర్మపురి, డాక్టర్ ఆది విష్ణు, మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, సిహెచ్ మహేష్, జగన్నాథం, శ్రీనివాస్ దీపిక భార్గవి శైలజ తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హనుమాన్ దేవాలయం ఉత్సవాలలోపాల్గొన్నమిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పలవెంకటేష్



**కల్వకుర్తి.ఏప్రిల్ 10. మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్,గంప వెంకటేష్ గుప్తా.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం,డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి , కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ చింతల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, వెంకటేష్, సత్యం, కిష్టయ్య, రాజు ,ఉప సర్పంచ్లు ఖాజా, శ్రీను నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.